**పోలీస్ కమీషనర్  కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.26.01.2022.**

# 73వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన పోలీస్ కమీషనర్

.......***శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్.,*** .....

ది. 26. 01. 2022వ తేదీన 73వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడ పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం  జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్. గారు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించగా, పోలీస్ బ్యాండ్ వారు లయబద్ధంగా జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి 73వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను పోలీస్ కమీషనర్ గారు తెలియజేసి అనంతరం పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి మిఠాయిలు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, ఐ.పి.ఎస్., గారు, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి. శ్రీ కె.వి.వి.ఎన్.వి.ప్రసాద్ గారు, హెడ్‌క్వార్టర్ ఏ.సి.పి. శ్రీ చెంచి రెడ్డి గారు, సి.సి.ఆర్.బి. ఏ.సి.పి. శ్రీ వెంకటేశ్వరరావు గారు మరియు ఇన్‌స్పెక్టర్‌లు, ఆర్.ఐ.లు, ఎస్.ఐ.లు, స్పెషల్ బ్రాంచ్, సి.సి.ఆర్.బి., పరిపాలనా విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --